క్లుప్తంగా

సీతాదయాకర్‌రెడ్డికి ఘన సన్మానం



మక్తల్: రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సీతాదయాకర్‌రెడ్డిని ఆదివారం పర్కాపూర్ గ్రామంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, బీకేఆర్ చైర్మన్ బాలకృష్ణారెడ్డితో పాటు పలువురు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రకాంత్‌గౌడ్, కోళ్ల వెంకటేష్, శ్రీనివాసులు, జగదబిరెడ్డి, రవికుమార్, శ్రీనివాస్‌రెడ్డి, చెన్నయ్యసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు

ఊట్కూరు: మండల కేంద్రంలోని పాతపేట ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి ఊట్కూరుకు చెందిన ఎం. బసిరెడ్డికి 5 తులాల వెండి కడియం, ద్వితీయ బహుమతి తిప్పరాస్‌పల్లి గ్రామానికి నవీన్‌కు 3 తులాల వెండి కడియం బహూకరించారు. కార్యక్రమంలో ముగ్దం రాము, అశోక్, రవికుమార్, భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

6 ఇసుక టిప్పర్లు సీజ్



కృష్ణా: మండలంలోని టైరోడ్‌లో గల కృష్ణానది నుంచి శనివారం రాత్రి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న కర్ణాటకకు చెందిన 6 టిప్పర్లను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ ఎండీ నవీద్ ఆదివారం తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: గుండుమాల్ మండలం కొమ్మూర్ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను బోగారం గ్రామ పరిధిలో రెవెన్యూ అధికారులు శనివారం రాత్రి అధికారులు పట్టుకున్నారు.

ఘనంగా తిరుమలనాథ స్వామి జాతర

నారాయణపేట రూరల్ : మండలంలోని తిర్మలాపూర్ గ్రామ శివారులోని గుట్టపై వెలిసిన తిరుమలనాథస్వామి జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో అభిషేకం, అర్చన, మహా మంగళహారతి కార్యక్రమాలు కనులపండువగా సాగాయి. ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, వివిధ పార్టీల నాయకులు స్వామి వారిని దర్శించుకొన్నారు. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం రథోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడిగా జాన్‌వెస్లీ

అమరచింత: సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడిగా అమరచింత పట్టణానికి చెందిన సీపీఎంరాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఎంపిక కావడం హర్షనీయమని సీపీఎం మండల కార్యదర్శి జీఎస్. గోపి అన్నారు. తమిళనాడులోని మదురైలో జరిగిన ఆల్‌ఇండియా సీపీఎం సమావేశంలో జాన్‌వెస్లీకి సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. మదురైలో జరిగిన సమావేశాలకు మండలం నుంచి హాజరైనట్లు తెలిపారు.



మక్తల్‌లో సీతారాముల కల్యాణోత్సవంలో వడి నింపుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు



మక్తల్‌లో అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న బీకేఆర్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి



చింతల్‌దిన్నెలో పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



ధన్వాడలో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి దంపతులు

కోదండరాముని కల్యాణం కమనీయం

- ఘనంగా శ్రీరామనవమి వేడుకలు
- కల్యాణోత్సవంలో భక్తుల పారవశ్యం

సాక్షి నెట్‌వర్క్: శ్రీరామనవమి వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. రామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాల్లో ముత్యాల పందిర్లలో అభిజిత్ లగ్నంలో ఉదయం 11:35 గంటలకు వేద పండితులు మంత్రోచ్చరణల నడుమ సీతారాముని కల్యాణ వేడుకలు వైభవంగా జరిపించారు. సీతాసమేతుడైనా శ్రీరామచంద్రుడి ఉత్సవ విగ్రహాలకు ఊరేగింపు నిర్వహించారు. ఆలయాల వద్ద వడపప్పు పానకం, అన్నప్రసాద వితరణ గావించారు. శ్రీరామచంద్రుని నామస్మరణతో భక్తులు పారవశ్యం పొందారు.

- మరికల్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి దంపతులు రాములోరికి తలంబ్రాలను ఊరేగింపుగా తీసుకెళ్లి శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు.
- కొత్తపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
- నర్వ మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచే ఆలయాల్లో పూజలు చేశారు.
- మాగనూర్ మండల కేంద్రంలో ఆంజనేయస్వామి దేవాలయంలో గ్రామస్తులు సీతారాముల కల్యాణాన్ని వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ వాకిటి పూలవాతి ఇంటి నుంచి సీతారాముల విగ్రహాలను అంగరంగ వైభవంగా ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు.
- ఊట్కూరు పాతపేట ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కళశ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.
- మద్దూరులోని రామాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జల్ది వేడుక నిర్వహించారు. మాజీ సర్పంచ్ అరుణవెంకట్‌రాములు మేళతాళాలతో స్వామివారికి పట్టువస్త్రాలు, పుస్తె మెట్టేలు తీసుకొచ్చారు. చింతల్‌దిన్నేలో నిర్వహించిన కల్యాణానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హాజరయ్యారు.
- నారాయణపేట మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం సదాశివరెడ్డి, రూరల్ ఎస్‌ఐ రాయుడు, రిటైర్డ్ తహసీల్దార్ జంగిటి నారాయణ వీహెచ్‌పీ నాయకులు పాల్గొన్నారు.
- దామరగిద్ద మండలంలోని కందెన్‌పల్లిలో నిర్వహించిన కల్యాణ వేడుకల్లో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్‌కుమార్‌రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.
- మక్తల్ ఉమమామహేశ్వర ఆలయం, చక్కెర ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని దత్తక్షేత్రంలో ఉత్సవాలు వైభవంగా జరుపుకొన్నారు.
- కోస్గి పట్టణం శ్రీరామ నామస్మరణతో మార్మోగింది. పట్టణ నడిబొడ్డున గల రామాలయంతో పాటు సమీపంలోని కర్నెకోట ఆంజనేయస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేడుకల్లో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.
- ధన్వాడ మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద సీతారాముల కల్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించారు. పంచాయతీ తరుపున స్వామివారికి పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి దంపతులు సమర్పించారు.



భూనీడులో సీతా రాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు



పెద్దకడ్మూర్‌లో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు



కాన్‌కుర్తి శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న కుంభం శివకుమార్‌రెడ్డి



రాందేవునిగుట్టపై కల్యాణానికి హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు



మరికల్‌లో సీతరాముల కల్యాణంలో హారతి ఇస్తున్న అర్చకులు



మద్దూరులో రామనవమి సందర్భంగా జల్ది ఊరేగింపు



మాగనూర్‌లో సీతారాముల కల్యాణ మహోత్సవంలో గ్రామస్తులు



జాజాపూర్‌లో రాముడి చిత్రపటంతో భారీ ర్యాలీ

చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

మరికల్: మండల కేంద్రంలో యువక మండలి సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే పర్ణికారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల దాహార్తి తీర్చడం కోసం ముందుకొచ్చిన దాతను ఎమ్మెల్యే అభినందించారు. అదే విధంగా కుర్వగేరిలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, సూర్యమోహన్‌రెడ్డి, హరీష్, కృష్ణయ్య, ఆంజనేయులు, రాజు, మొగులప్ప, రామకృష్ణ, అఖిలపక్షం పార్టీల నాయకులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

ఆర్మీకి ఎంపికైన యువకులకు సన్మానం

నారాయణపేట: ఇండియన్ ఆర్మీ, నేవీ, టెరిటోరియల్ విభాగాలకు దామరగిద్ద మండలానికి చెందిన పలువురు యువకులు ఎంపికైన సందర్భంగా ఆదివారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్‌కుమార్ రెడ్డి శాలువాలతో యువకులను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్ తదితరులు ఉన్నారు.



యువకులను సన్మానిస్తున్న రాజ్‌కుమార్‌రెడ్డి

జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులతో కుంభం శివకుమార్‌రెడ్డి

దామరగిద్ద: జాతీయస్థాయి క్రీడల్లో అవకాశం పొందేలా యువత రాణించాలని డీసీసీ మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కాన్‌కుర్తిలో నిర్వహించిన కాన్‌కుర్తి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఆయన ప్రారంభించి క్రీడాకారులతో మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బస్వరాజ్, పట్టణ అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

నారాయణపేట: గవర్నమెంట్ మెడికల్ కళాశాల–జనరల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తున్నట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకిషన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడికల్ కళాశాల, పారామెడికల్, నర్సింగ్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, నృత్య, ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి



కృష్ణా: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని నేరడగం పీఠాధిపతి శ్రీపంచమ సిద్ధలింగ మహాస్వామి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని లిటిల్ ఏంజిల్స్ స్కూల్ 7వ వార్షికోత్సవంలో ఆయన హాజరై మాట్లాడారు. విద్యతో జీవిత లక్ష్యాన్ని సాధించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు శివరాజ్‌పాటిల్, కెఎన్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణా, పంతిగి కృష్ణా, పునా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం



పార్వతి, పరమేశ్వరుల విగ్రహాలు



ఉత్సవాలకు సిద్ధమైన ఆలయం

- నేటి నుంచి ప్రారంభం
- 10న రథోత్సవం

కృష్ణా: మండల పరిధిలోని చేగుంట గ్రామంలో వెలసిన పార్వతీ పరమేశ్వరుల బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు ఆలయ పీఠాధిపతి క్షీరలింగ మహాస్వామి తెలిపారు. ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 8న మంగళవారం ఉదయం గ్రామం నుంచి ఉత్సవ విగ్రహాలను ఆలయానికి తీసుకెళ్లడంతో పాటూ పల్లకీ సేవ, ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. అదే విధంగా 9న అలంకరణ, రుద్రాభిషేకం, బిల్వార్చన, పల్లకి సేవ, నందికోలు ఉత్సవంతో పాటూ సాయంత్రం ప్రభోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10న రథోత్సవం, భక్తి ప్రవచనాలు, భజనమండలి చేత భజనగీతాలు ఉంటాయని, 11వ తేదీన సందెరాళ్ల పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాలకు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి వేలాది మంది భక్తులు హాజరై మొక్కులను తీర్చుకోనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలు జయప్రదం చేయాలని వారు కోరారు.

సన్నబియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే

మాగనూర్: పేద ప్రజలకు సన్నబియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని బైరంపల్లిలోని రేషన్‌షాపులో సన్నబియ్యం పంపిణీ చేశారు. పేదల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బైరంపల్లి సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బీజేపీ బలోపేతానికి భాగస్వాములు కావాలి

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య



మక్తల్‌లో బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న కొండయ్య

మక్తల్: గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి అందరూ భాగస్వాములు కావాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య అన్నారు. ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో కమల జెండా ఎగురవేశారు. కొండయ్య మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. నరేంద్రమోదీ నాయత్వంలో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపించాలన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కర్నిస్వామి, మండల అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి: మండలంలోని భూనీడులో బీజేపీ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు.

మరికల్: బీజేపీ మండల నాయకులు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి నర్సన్‌గౌడ్, మండల అధ్యక్షుడు వేణుగోపాల్, భాస్కర్‌రెడ్డి, రాజేష్, రమేష్, చెన్నయ్య, శివకుమార్, వెంకటేష్, మహేష్, రవి, ప్రకాష్, నరేష్ పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను మండల అధ్యక్షుడు శివరాజు ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ఉమేష్, గోవర్ధన్‌గౌడ్, రాంచద్రయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ జెండావిష్కరణ గావించారు. ప్రపంచంలో కెల్లా అతి పెద్ద పార్టీగా అవతరించిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు నారాయణ, అశోక్‌గౌడ్, రాంగోపాల్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు నల్లె నర్సప్ప మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి గత 45 సంవత్సరాలుగా ప్రజల సమస్యలను పరిష్కరించుటకు నిరంతం పోరాటాలు చేస్తుందని గుర్తుచేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అమర్‌కుమార్ దీక్షిత్, సోమశేఖర్‌గౌడ్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని బిజ్వార్, ఊట్కూరు గ్రామాల్లో బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు రమేష్, బిజ్వార్ బూత్ కమిటీ అధ్యక్షుడు అశోక్‌కుమార్ బీజేపీ జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి భాస్కర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు తెలియజేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్యగౌడ్, గోపాల్, రమేష్, ఆంజనేయులుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మాగనూర్‌లో బీజేపీ జెండా ఆవిష్కరించిన జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేఖర్‌గౌడ్

నర్వ: తెలంగాణాలో బీజేపీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పార్టీ మండల అధ్యక్షుడు అజిత్‌సింహారెడ్డి అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. బీజేపీ జెండాలను బూత్ అధ్యక్షులు, మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఎగురవేశారు.

మద్దూరు: రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మదన్ సూచించారు. పట్టణంలో బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు శంకర్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటయ్య, రాజు, గోపాల్‌రెడ్డి, భరత్, సాయిలు, బర్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



టోర్నమెంట్ ప్రారంభిస్తున్న నాయకులు

ఊట్కూరు: మండలంలోని అమీన్‌పూర్ గ్రామంలో కీర్తిశేషులు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎన్ నారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఆదివారం క్రికెట్ టోర్నమెంట్‌ను పీఏసీఎస్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి, శివారెడ్డి, సుధాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. మొదటి బహుమతిగా రూ.22,222, ద్వితీయ బహుమతిగా రూ.11,111 అందజేయనున్నట్లు తెలిపారు. వారం రోజులపాటు టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి అశోక్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, భీంసేన్, నాగేష్, రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేణుగోపాలస్వామి ప్రభోత్సవం

కృష్ణా: కున్సిలోని వేణుగోపాలస్వామి ప్రభోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పల్లకీ సేవ, కళశం ఊరేగింపు, ధ్వజారోహణ కార్యక్రమాలు జరిపించారు. అదే విధంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జ్యోతులు, స్వామి వారికి కల్యాణోత్సవం చేశారు. సోమవారం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం, సాయంత్రం పాలఉట్టి పగుల కొట్టే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలకు నేరడగం పక్షిమాద్రి విరక్త మఠం పీఠాధిపతి పంచమ సిద్ధలింగ మహాస్వామి, క్షీరలింగేశ్వర స్వాములు హాజకానున్నట్లు పేర్కొన్నారు.



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు